సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**ఏప్రిల్ 15, 2019**

## ది భీమవరం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, భీమవరం(ఆంధ్రప్రదేశ్) కు భారతీయ రిజర్వు బ్యాంక్ నిర్దేశాల జారీ

ప్రజల ప్రయోజనాల కోసం, ది భీమవరం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, భీమవరం (ఆంధ్రప్రదేశ్) కు కు కొన్ని నిర్దేశాలను జారీ చేయడం అవసరం అని భారతీయ రిజర్వు బ్యాంక్ గుర్తించింది. తదనుగుణంగా, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949, సెక్షన్ 35 ఏ, సబ్ సెక్షన్ (1) (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించే మేరకు) తో పాటు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, సెక్షన్ 56 క్రింద నిబంధనల ప్రకారం భారతీయ రిజర్వ్ బ్యాంక్ తమకు సంక్రమించిన అధికారాలతో, ది భీమవరం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, భీమవరం (ఆంధ్రప్రదేశ్) మార్చి 28, 2019 తేదీ పనిముగింపు వేళ నుండి, ఈ క్రింద పేర్కొన్న మేరకు మరియు సూచించిన పద్ధతిలో తప్ప, భారతీయ రిజర్వ్ బ్యాంక్ లిఖితపూర్వక అనుమతిపొందనిదే, వారు లోనులు మరియు అడ్వాన్సులను ఇవ్వరాదు మరియు నవీకరించరాదు; ఎటువంటి చెల్లింపులు చేయరాదు; అప్పులు తీసుకొనుట, క్రొత్త డిపాజిట్లు అంగీకరించడంతో సహా, ఎటువంటి రుణభారం స్వీకరించరాదు; వారి విధులు, బాధ్యతలు నేరవేర్చుటలో గాని ఇంకే విధంగాగాని, నగదు చెల్లించుట, చెల్లింపుకై అంగీకరించుట చేయరాదు; ఎటువంటి రాజీ, సర్దుబాటు ఒప్పందములు కుదుర్చుకోరాదు; మరియు వారి ఆస్తులను, సంపత్తులను అమ్మరాదు, బదిలీ చేయరాదని ఇందుమూలంగా నిర్దేశిస్తున్నారు:-

(అ) డిపాజిటుదార్లు తమ పొదుపు ఖాతా, కరెంట్ ఖాతా లేక ఏదేని పేరుతో పిలువబడే ఇతర డిపాజిట్ ఖాతాల మొత్తం నిల్వనుంచి కేవలం ₹ 1000/- (వెయ్యి రూపాయలు మాత్రమే) ఉపసంహరించడానికి అనుమతించబడతారు; అయితే అటువంటి డిపాజిటుదారు బ్యాంకుకు ఏ విధంగానైనా ఋణపడి ఉంటే, అంటే రుణగ్రహీతగా గాని లేదా జామీనుదారుగా గాని, ఆ మొత్తాన్ని ముందుగా సంబంధిత ఋణ ఖాతా/ఖాతాలకు సర్దుబాటు చేసిన తరువాతనే.

(ఆ) అదే పేరు మరియు అదే సామర్థ్యం (కెపాసిటీ) కలిగి ఉన్న ప్రస్తుత కాలపరిమితి డిపాజిట్లు గడువు తీరితే వాటిని పునరుద్ధరించవచ్చు.

(ఇ) శీర్షిక ఆదేశాలలో అనుమతించిన విధంగా ఖర్చులు భరించవచ్చు.

(ఈ) ప్రభుత్వ / యస్.యల్.ఆర్ ఆమోదిత (SLR approved) సెక్యూరిటీస్ లో పెట్టుబడి పెట్టవచ్చు.

ప్రత్యేకంగా, భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారి లిఖిత పూర్వక అనుమతి పొందనిదే ఆ బ్యాంక్ ఎటువంటి ఇతర బాధ్యతలు జరపడం లేదా రద్దు చేయడం కుదరదు.

వివరాలతో కూడిన ఆదేశాల నకలును ఆసక్తి గల ప్రజల పరిశీలనార్థం బ్యాంక్ పరిసరాలలో ఉంచడం జరుగుతుంది. పరిస్థితులను బట్టి రిజర్వు బ్యాంక్ తమ ఆదేశాలలో మార్పు చేసే అవకాశాన్ని పరిశీలించవచ్చును.

రిజర్వ్ బ్యాంక్ చే నిర్దేశాల జారీ ని, స్వతహాగా బ్యాంక్ లైసెన్స్ ను ఆర్బీఐ రద్దు చేసినట్లుగా ఎంతమాత్రం భావింపరాదు. బ్యాంక్ తన ఆర్థిక పరిస్థితి మెరుగయ్యే వరకూ, నిబంధనలకు లోబడి, తన కార్యకలాపాలను కొనసాగిస్తుంది. ఈ ఆదేశాలు మార్చి 28, 2019 తేదీ పనిముగింపు వేళ నుండి ఆరు నెలల కాలం పాటు అమలులో ఉంటాయి మరియు సమీక్షకు లోనవుతాయి.

**(అనిరుద్ధ డి.జాధవ్)**
**జనరల్ మేనేజర్**

**పత్రికా ప్రకటన: 2018-2019/2454**